కథ

# అసమర్థుడికో బహుమతి

డా॥ బి.ఎస్.ఎన్ మూర్తి



కొంతమందికి ఈ సమాజంలో సానుభూతులూ, ఓదార్పులూ, అమితమైన తృప్తినిస్తాయి. ఆ సానుభూతికోసం వారు ఎంతకైనా తెగిస్తారు. అలాటి వ్యక్తే నా భార్య కవిత. ఆమె ఇప్పుడు లేదు. చనిపోయి ఏడాదయింది. కాని బ్రతికినంతకాలం నన్ను పెళ్లాన్ని బాధలు పెట్టే మొగుడిగా సమాజానికి చూపించింది. సంసారాన్ని కూలగొట్టుకునే స్థాయికి ఆమె దిగజారింది. ఆమెలో మానసిక పరిపక్వతే లేదు. బ్రతుకు బజారుపాలవుతుందన్న భయంతో ఆమె చేష్టలన్నిటినీ కప్పిపుచ్చేవాడిని.

నన్ను అర్థం చేసుకున్నది శశిరేఖ ఒక్కర్తే. ఆమె నా భార్యకు స్వయానా చెల్లెలు. 'బావా! అక్కతో సుఖపడలేకపోతున్నావుకదా?' అని ఎన్నోసార్లు అంది. "అది జగమొండి. నువ్వు దానికి భర్తగా దొరకడం దాని అదృష్టం." అని కూడా అనేది.

నేను నా భార్యతో గడిపిన జీవితానికి పర్యవసానంగా ఆమె గర్భవతి కూడా అయింది. ఆడపిల్లను కంది. అదే సమయంలో శశిరేఖకు పెళ్లయింది. భర్తపేరు విశ్వనాథం. అత్తవారింటికి ఆమె వెళ్లిపోయింది.

వరుసగా రెండేసి రోజులు తిండి తినకపోవడమూ, తినేరోజు రెండు చెంచాల అన్నం మాత్రమే తినడమూ ఇదీ నా భార్య వరస. చేతిలో చంటిపిల్లకు ఆరునెలలు నిండాయి. ఆమెను పెంచి పెద్దదాన్ని చేయడానికి సామర్థ్యం, ఆసక్తి ఉన్న తల్లిలా కాక కవిత మరో రూపంలో దర్శనమిచ్చేది. మంచిమాటగాని, ఆమె ఆరోగ్యం గురించికాని ఏ సలహా ఇచ్చినా 'నాకు తెలుసులే' అంటూ మొండి జవాబులు చెప్పేది. శుష్కించి సన్నగా, పీలగా తయారయింది.

ఒకరోజు ఉదయాన్నే ఆమె స్టౌ దగ్గర అజాగ్రత్తగా ఉండటం గమనించి జాగ్రత్తగా వంటచేసుకోమని హెచ్చరించి ఆఫీసుకు వెళ్లాను. అదేరోజు ఆఫీసులో నాకు వార్త అందింది. ఆమెకు స్టౌ వల్ల అగ్నిప్రమాదం జరిగిందని. హుటాహుటీన ఇంటికి చేరాను.

ఆమెను హాస్పిటల్‌లో చేర్చాను. శరీరంలో సగభాగం కాలింది. బ్రతకడం కష్టం అన్నారు డాక్టర్లు. పోలీసులు స్టేటుమెంట్లు తీసుకున్నారు. కవిత నాకు చేసిన ఉపకారం తన అజాగ్రత్త వల్లే ఈ ప్రమాదం జరిగిందని మరణ వాంగ్మూలం ఇవ్వడం. నేను ఆమెకు వంట సమయంలో పొయ్యిదగ్గర జాగ్రత్తలు చెప్పినరోజే ఈ ప్రమాదం జరగడమేమిటి? నాకు తెలుసు. నా మాటను లక్ష్యపెట్టడం లేదన్న తృప్తికోసం మరికొంత అజాగ్రత్తగా ఉండి ఉంటుంది. తన ప్రాణంమీదికి వచ్చేంత తీవ్రమయిన ప్రమాదం జరుగుతుందని ఆమె కూడా ఊహించి ఉండదు.

కవిత మరణించింది. నేనూ, నా ఆరునెలల కూతురూ మిగిలాము.

నా కుమార్తె ఆలనా పాలనా చూడటానికి మా అత్తగారింట్లోనే వదిలేసాను. వారానికో రెండుసార్లు ఆమెను చూడటానికి వెళ్లేవాడిని.

ఒకసారి అలా వెళ్లిన సందర్భంలోనే మరదలు శశిరేఖ పుట్టింటికి వచ్చి ఉంది. నాతో ప్రత్యేకంగా కొన్ని విషయాలు మాట్లాడాలట. సాయంత్రం డాబామీదకి రమ్మంది.

చీకటిపడేవేళ డాబామీదికి వెళ్లి ఆమెకోసం ఎదురుచూస్తూ పిట్టగోడమీద కూర్చున్నాను. గూళ్లకి చేరుకుంటున్న పక్షుల కిలకిలలు ఒక ప్రక్క వినిపిస్తున్నాయి. అప్పుడే పొడిచిన నక్షత్రాలమధ్య ఆకాశం నల్లగా మారుతోంది. ఆమె ఏం మాట్లాడుదామనుకొంది? నేనాలోచిస్తున్నాను. గడిచిన కొద్ది నెలలుగా నేను గమనించిన విషయాలు కొన్ని ఉన్నాయి. ఆమె వైవాహిక జీవితం చాలా అసంతృప్తిగా ఉందని నాకు తెలుసు. ఆమె గురించి ఆలోచిస్తూ ఉండగానే ఆమె వచ్చింది. నా ఎదురుగా నిలబడింది.

చెరువుగట్టు మీదనుండి చల్లగాలి వచ్చి ముఖాన్ని తాకింది. శశిరేఖతో అన్నాను. "చెప్పు. ఏం చెప్పాలనుకున్నావు?" ఆమె నిదానంగా అంది. "బావా! నువ్వు సుఖపడుతున్నావా?"

నేను చెప్పాను. "సుఖం అంటే నాకు తెలీదు. బ్రతకాలి కదా. అందుకే బ్రతికేస్తున్నాను."

"పోనీ, నేను సుఖపడుతున్నానా?"

"నాకు అర్థమయినంత వరకూ లేదనే అనుకుంటాను." అన్నాను.

"నా భర్తగురించి, సంసారం గురించి కొన్ని విషయాలు చెబుతాను విను." అంటూ చెప్పింది.

***

వాళ్ల అత్తమామల కుటుంబం అంతా పొదుపుమయం. ఇంట్లో నిత్యం ఎక్కడ ఎంత ఖర్చవుతుంది? ఎలా మిగల్చాలి? అన్న సంభాషణలే. వాళ్లు లేనివాళ్లా అంటే అదేమీ కాదు. కాస్త సుఖంగా బ్రతకడానికి సరిపడా ఉంది. మండే ఎండల్లో కూడా ఫాను వెయ్యకుండా కరంటు ఆదా చేస్తారు. భర్తకు మానసిక ఎదుగుదల లేదు. భార్యతో జీవితాన్ని పంచుకోవాలన్న బాధ్యతలేని వ్యక్తి. ఎప్పుడూ తల్లి వెనకాలే తిరుగుతారు. భార్యతో ప్రణయకేళి మొక్కుబడిగా ముగించి, పోయి తల్లి దగ్గరకు చేరి పడుకుంటాడు. పొదుపులో అతడిదీ తల్లిదండ్రుల మార్గమే. తన చెప్పులు పాడైపోతే ఒక స్నేహితుడు వదిలేసిన చెప్పులు తెచ్చుకుని నెలల తరబడి వాడేస్తున్నాడు. అంతటితో ఆగలేదు. భార్య చెప్పులు కూడా పాడైపోతే ఆమెకు అలాటి సెకండుహేండు జత ఒకటి సంపాదించి పెట్టాడు.

***

నాకు అర్థం అయింది. జీవితం అన్నది ఏమైనా ఉంటే అది ఆమె కోల్పోయింది. "ఇప్పుడు చెప్పు. నేను సుఖపడుతున్నానా?" అంది శశిరేఖ.

"లేదు" అన్నాను.

"మరి మనిద్దరం సుఖపడే మార్గం వెతుక్కోవచ్చుగా?"

"ఏమిటది?"

"నేను నీ భార్యగా కొత్త జీవితం ప్రారంభిస్తాను."

గాలి స్తంభించింది. మనస్సు అచేతనమయింది.


"నేను పెళ్లయిన వాడిని." అన్నాను.

"అయితేనేం నీకిప్పుడు భార్య లేదుగా?"

"కాని నీకు భర్త ఉన్నాడు." అన్నాను.

ఆమెకు కోపం వచ్చింది. "అతడికి నేను భార్యనన్న భావం ఉందంటావా? నాకూ ఓ వ్యక్తిత్వముంటుందని తెలీదు. నేను మనిషిగా పుట్టిన నేరానికి ఈ జీవితం నాకు శిక్ష కాకూడదు. నాకు స్వేచ్ఛ కావాలి. ఈ సంకెళ్లు తెగిపోవాలి. ఎక్కడెక్కడికో ఎగిరిపోవాలి."

పక్షుల కిలకిల ధ్వనులు తగ్గాయి. ఆమె చెబుతూంది. " నీ జీవితం చీకటిమయం అని నాకు తెలుసు. ఆ చీకట్లో ఓ చిన్నదీపం వెలిగించగలనన్న విశ్వాసం నాకుంది. అన్నిటికన్నా ముఖ్యం నీ కూతురు. దానికి



## ఎంత సిగ్గరో!

జనం మధ్య చాలా సిగ్గరుల్లా కనిపిస్తూండే నటీమణులు కొందరు, హఠాత్తుగా బయట అత్యాధునికంగా కనిపిస్తే తెల్లబోతారెవరైనా. శరీరానికి అంటుకుపోయిన బట్టలతో నటి తబ్బూ, తన సోదరి ఫరాతో డాన్స్ చేస్తూ కనిపించిందట ఓ క్లబ్‌లో. అది కూడా మాన్య అంటే మనీషాకోయిరాలాకు. ఆశ్చర్యపోయిన మాన్య, తబ్బూతో కలిసి డాన్సు చేసిందట. ఎంతో సిగ్గు పడుతూ వుండే తబ్బూ కూడా ఇలా పార్టీలో వేషం మార్చేసి డాన్సు చేస్తున్నదేమిటా? అని చాలామంది నోళ్లు వెళ్లబెట్టి మరీ చూశారట.

చల్లగా శరీరాన్ని తాకింది. "ఏం భయపడుతున్నావా?" అంది శశిరేఖ.

"భయపడ్డం లేదుగాని ధైర్యం చాలడం లేదు." అన్నాను.

ఆమెను లేపుకుపోతే సంఘంలో నేను దుష్ప్రచారాన్ని ఎదుర్కోవాలి. దానికితోడు కోర్టులూ, చట్టాలూ ఉంటాయి. కాని నా కుమార్తెకు తల్లిగా ఆమె తప్ప ఈ ప్రపంచంలో మరెవరూ న్యాయం చేకూర్చలేరన్న విశ్వాసం నాకుంది.

దూరాన్నుండి వచ్చిన మబ్బుతునక నక్షత్రాల కాంతిని కప్పేసింది.

"నాకు కొంత సమయం కావాలి. నిర్ణయించడానికి." అన్నాను.

"ఎంత సమయం కావాలి."

"సుమారు ఒక ఏడాది." అన్నాను.

"కాసేపు ఆగి అంది." సరే. నీ కోసం ఒక ఏడాది వరకూ నిరీక్షిస్తాను. నీ తలపులతో బ్రతుకుతాను. గుర్తుంచుకో.

ఆమె డాబా మీదనుండి క్రిందకు దిగింది.

ఆకాసం వంక చూశాను. మబ్బుచాటున ఎన్ని నక్షత్రాలు దాక్కున్నాయో,



మనసులోవల అన్ని ఆశలు దాగి ఉన్నాయి. ఈ అనంత విశ్వంలో ఈ భూమి ఎంత? ఈ భూమ్మీద నేనూ, శశిరేఖా ఏ మాత్రం? మా ఇద్దరి సమస్య పరిణామం ఎంత? కాసేవ ు దీర్ఘాలోచనలో పడ్డాను. తర్వాత క్రిందికి దిగాను.

***


నెలలు గడుస్తున్నాయి. నా కూతురు నడక నేర్చుకొంది. మా అమ్మ నాకు పెళ్లి సంబంధాలు చూడటం ప్రారంభించింది. కాని నా జీవితం నాది. నా నిర్ణయం నేనే తీసుకోవాలి. అద్దం చూసుకొన్నప్పుడు అందులో నా ప్రతిబింబం పరిహసించేది. నేను అసమర్థుడినా? నన్ను కోరిన స్త్రీకి జీవితం ఇవ్వలేనివాడినా? కాదు. అలాటివాడిని కాకూడదు. శశిరేఖను స్వీకరించడానికి సిద్ధపడ్డాను. నా నిర్ణయం ఆమెకు తెలియజెయ్యాలి. అంతే.

ఈసారి నా కుమార్తెను చూడ్డానికి అత్తవారింటికి వెళ్లినప్పుడు శశిరేఖ అక్కడ ఉంది. నా నిర్ణయాన్ని ఆమెకు చెబితే ఎంత సంతోషిస్తుందో? చెప్పబోయి ఆగాను. ఆమె కడుపు ఎత్తుగా ఉంది. ప్రశ్నార్థకంగా చూశాను.

"ఏడోనెల కడుపుతో ఉన్నాను. రెండు రోజులక్రిందటే అమ్మా నాన్న పురిటికని ఇక్కడకి తీసుకువచ్చారు." అంది.

## తిరగబడిన డ్రైవింగ్

గత ఏడాది రోడ్డు మీద ఆక్సిడెంట్ చేసేసిన సల్మాన్ ఖాన్ మీద బోలెడు కేసులు పెట్టారు. తండ్రి సలీమ్ ఖాన్ మాత్రం సల్మాన్ డ్రైవ్ చేయకుండా కావలసినన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. అందుకే ఇటీవలో ప్రెస్ మీట్‌కు ఉదయం తొమ్మిదింటికి రావలసిన సల్మాన్, మధ్యాహ్నం రెండింటి కొచ్చాడు. 'తేరే నామ్' చిత్రం ప్రీ వ్యూ చూసేందుకు రాజకీయనాయకులు ఎంతో ముందుగానే వచ్చినా, తను మాత్రం చాలా ఆలస్యంగా వచ్చాడు. వారితో "అయ్యా! నా డ్రైవర్‌ను, కారు చాలా మెల్లిగా తోలాలని మా నాన్నగారు ఆజ్ఞాపించారు. అందువల్లే నేను ఆలస్యంగా రావలసివచ్చింది" అన్నాట్ట. పాపం!



కాలం పరిహసించింది. ఆమె ఆరోజు నన్ను కోరినప్పుడు ఉన్న సమస్య కన్నా ఇప్పుడు ఉన్న సమస్య మరీ జటిలమయింది. అయినా సరే నా నిర్ణయం మార్చుకోదలుచుకోలేదు.

"నిన్ను స్వీకరించడానికి నిశ్చయించుకున్నాను." అన్నాను.

"అందుకోసం ఇన్ని నెలలు కావలసి వచ్చిందా? మనకోసం సృష్టిధర్మం ఆగదు." అంది.

"ఇప్పటికే నేను సిద్ధంగా ఉన్నాను. మీతోబాటు నీ కడుపులో ఉన్న సంతానాన్ని కూడా స్వీకరిస్తాను." అన్నాను.

"కాని నేనందుకు సిద్ధంగా లేను. నేను పురిటికని ఇక్కడకు వచ్చాను. ఇప్పుడు మా తల్లిదండ్రులకు మాట తేలేను. పురుడుతీరే దాకా ఏ నిర్ణయమూ చెయ్యను." అంది.

నా నోరు మూగబోయింది.

***

రెండు నెలలు గడిచాయి.

ఆరోజు మావయ్యగారింటికి వెళ్లినప్పుడు శశిరేఖకు పురిటిసమయం. నొప్పులు ప్రారంభమయ్యాయి. ఆమె అత్తవారింటికి వర్తమానం వెళ్లింది. ఊర్లో ఉన్న నాటు మంత్రసాని పురుడు పొయ్యడానికి వచ్చింది.

గదిలో పురిటినొప్పులకు శశిరేఖ అరచిన అరుపులు నా హృదయాన్ని కలచివేసాయి. ప్ర సవం అయింది. "మగపిల్లాడు" అంది మంత్రసాని.

ఒక్కక్షణం మనస్సు తేలికపడింది. కాని మంత్రసాని మరో విషయం చెప్పింది. రక్తస్రావం ఆగడం లేదు. తల్లిప్రాణం ప్రమాదంలో ఉంది.

ఇంట్లో అందరికీ కంగారు. ఆమెను పట్నంలో హాస్పిటల్‌కు తరలించే ప్రయత్నంలో నేను పురుటిగదిలోకి తొందరగా శశిరేఖకు వళ్లంతా చెమటలు. ఆ వట్టుకున్నాను. ఆమె నావైపు చూ "నాకు బ్రతకాలన్న కోరిక చచ్చిపోయింది. అందుకే దేవుడు తీసుకుపోతున్నాడు."

"ఛ! అవేం మాటలు. మరేం భయంలేదు అంతా సర్దుకుంటుంది." అన్నాను. ఆమె నీరసంగా అంది. "నేను పోయాక నా పిల్లాడి నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావు కదూ."

"నువ్వు అలాటి మాటలు మాట్లాడకూడదు అన్నాను.

"నా భర్త, అతడి కుటుంబం అంతా డబ్బు


మనుషులు. నేనుపోతే వారి ఆలోచనలు వేరుగా వుంటాయి. వాళ్ల నా సంతానాన్ని చూడరు. నా కొడుకు నీ కొడుకుగా పెరగాలి."

"తప్పకుండా. నేను ఆ బాధ్యత తీసుకుంటాను." చేతిలో చెయ్యి వేశాను.

ఆమె క్షణంసేపు నా ముఖంవైపు చూసింది. ఎక్కడో పేలవంగా చిన్న చిరునవ్వు, తరువాత కళ్లు మూసింది. అప్పటిదాకా ఆదుర్దాతో చూస్తున్న మా అత్త 'చచ్చిపోయిందర్రా' అంటూ కుప్పకూలిపోయింది. "మనిషి ఇలా బెక్కేస్తే ఎలా పురుడుపోసేదీ?" అంటూ మంత్రసాని విసుక్కుంది. ఇల్లు గొల్లుమంది.

శశిరేఖ మరణించింది. ఆమెకన్నా మనిషిగా పుట్టినందుకు అర్థవంతంగా బ్రతకాలన్న ఆమె ఆశలు ముందు సమాధి అయ్యాయి.

నా ఆలోచనలు నావి. సకాలంలో నిర్ణయం తెలుపలేని నా అసమర్థతకూడా ఆమె మరణానికి కారణమా? ఆమె జీవితం ఆనందమయంచేసే సాహసం చెయ్యలేకపోయాను. భవిష్యత్తులో ఆ పురుటి పిల్లాడ్ని పెంచే బాధ్యత నాదే. వాడు నాకు రెండో సంతానం. అసమర్థుడినై శశిరేఖ అనురాగాన్ని పంచుకోలేకపోయినా, సమర్థుడినై ఆమె సంతానాన్ని పెంచుకుంటాను.




శశిరేఖ భర్త, అత్తమామలు వచ్చారు. అంత్యక్రియలు ముగిసాయి.

మనిషి అన్నవాడికి గుండె ఉండాలి. ఉండగానే సరిపోదు. అది కొట్టుకోవాలి. కొట్టుకుంటే సరిపోదు. శరీరంలోని అన్ని భాగాలకూ రక్తం సరఫరా చెయ్యాలి. అప్పుడే మనస్సు అంటే ఏమిటో తెలుస్తుంది. శశిరేఖ అత్తామామలు పురుటికందుని తాకనైనా లేదు. భర్త విశ్వనాథం అటువైపు చూడనే లేదు. గుండెలేనివాడు. అతడు కన్నీరు కార్చనూలేదు. శోకాన్ని నింపుకోనూ లేదు. అతడి తల్లి ఉద్దేశం అర్థమవుతూనే ఉంది. అతడికి మళ్లీ పెళ్లి చెయ్యబోతూంది.

కాలం ఆగిపోలేదు. వాచీలోని ముల్లు కదులుతూనే ఉంది. మనుష్యులు బాధల్ని, భయాల్ని మోసుకుంటూ బ్రతుకుతో పోరాడుతూనే ఉన్నారు. ఆ మనుష్యుల్లో నేనూ ఒకణ్ణి. పసికందుని చేతిలోకి తీసుకున్నాను. శశిరేఖ నాకిచ్చిన బహుమతి ఆ పసికందు. ■

**22వ పేజీ తరువాయి...**

శ్రీనివాసరావు (ఒంగోలు), డి.వి. సుబ్బారావు (ముండ్లమూరు), రావెల పురుషోత్తమరావు, మోక్షగుండం ఆనందకుమార్, బసవరాజు గంగాధరరావు, బి.వి. ఫణికుమార్, పెమ్మరాజు సీతారామలక్ష్మి, పి.సి. సుజాతా శాస్త్రి (గుంటూరు), చిల్లర చంద్రదరుడు (తెనాలి), బ్రహ్మాండం హర్షవర్ధన్ (పొన్నూరు), టి. సుమతి (పోరంకి), ఎమ్. వి. రామసుబ్బారావు (బాపట్ల), పొత్తూరి రాజమన్నార్, విస్సంరాజు సీతా నరశింహారావు, ఎమ్.వి.ఎస్.ఎన్. శాస్త్రి, మాడుగుల శ్రీనివాస్, ఆర్. ఇంద్రావతి, కరి చారుమతి (విజయవాడ), మొలుగు కమలాకాంత్, ఎస్. శ్రీనివాసరావు (నూజివీడు), వేమిరెడ్డి రామకోటారెడ్డి (జి.కొత్తూరు), లగిశెట్టి సరోజిని (గుడివాడ), తోకల నారాయణరా (కాజా), ఆర్. సత్య (కొవ్వూరు), బి.ఎ.ఎస్. ప్రసాద్ (పుల్లలపాడు), జి. సూరయ్య, గెడ్డం వెంకన్న (వీరవరం), కాటూరి ప్రశాంత్, తాడి రంగారావు (రాజమండ్రి), అప్పన సత్యవెంకట కృష్ణారావు (ధవళేశ్వరం), పి. జ్ఞానేశ్వరరావు (చెల్లూరు), ఆకొండి శారదాదేవి (అమలాపురం), కుంటుముక్కల శ్రీనివాసరావు, శ్రీమంతుల మాధవరావు, వై. ఉషా కిరణ్, పాలంకి ప్రభావతి (కాకినాడ), చక్రవర్తుల దుర్గాప్రసాద్ (యానాం), ఎ. పూర్ణచంద్రరావు, బి.హెచ్. విజయలక్ష్మి, విశాఖపట్నం), గొన్నాబత్తుల నరసింహారావు (కశింకోట), ఒరుగంటి మురళీధర్ (కర్నూలు), కరణం సుబ్రమణ్యం నాయుడు (నంద్యాల), దోనెపూడి నరేశ్‌బాబు (జూలేపల్లి), ఎస్. రాజ్యలక్ష్మి, ఎస్. ఎల్. నారాయణమూర్తి (జొన్నగిరి), శ్రీనివాసరావు సొంపాళె, యు.యు.యు. (ఎమ్మిగనూరు), సపారె ఈరణ్ణ, రుద్రరాజు అనసూయారాజు, యమ్. హసీనా బేగం (అదోని), మాడుగుల శశికళామోహన్ (గోరంట్ల), ఎ.టి. శ్రీనివాసన్, అప్పాజి రఘుకిరణ్ (అనంతపూర్), జి. ఎస్. వరలక్ష్మి, యం. తిరుపాలమ్మ (గుంతకల్), కణుగుల వెంకటరావు, భూపతి నారాయణస్వామి, (శ్రీకాకుళం), బోయిన రాజమౌళి (నరసన్నపేట), ఎన్. వట్టాభిరామపిళ్లై, ఎమ్. జయలక్ష్మి (కుప్పం), తెనాలి శేషగిరిరావు (జి.కె.వల్లి), ఎన్. కుమారస్వామి (వడమాలపేట), బి. జానకిరామయ్య, బండి సరోజ శ్రీలలిత, వి. సుశీలారాణి (నెల్లూరు), మలికిరెడ్డి వెంకటరెడ్డి (కడప), ఎస్.ఎస్. పిళ్లై, సి.ఎన్. భగవాన్, పి.హెచ్. దుర్గాప్రసాద్ (బెంగుళూరు), వేల్పూరి వేణుగోపాల్ (వల్లిపట్టు), ఉడాలి భాస్కరయ్య, డి. కె.మూర్తి, కోసూరి వెంకట కవిత (చెన్నై), కొండుపర్తి కాంతామణి (భువనేశ్వర్), మంత్రవాది కృష్ణవేణి (ముంబయి), పి.వి. రత్నా సుబ్బారావు (భిలాయి), వి.జి.ఆర్.కె. రాయ్ (జైపూర్).